

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం,
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రాజమహేంద్రవరం | ఆదివారం 04 అక్టోబర్ 2026 | I

దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు మంత్రి నారాయణ

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబర్ 3 (ప్రభాతవార్త) దివ్యాంగులకు అండగా నిలిచి వారి భవిష్యత్తుకు ధైర్యాన్ని అందించేందుకు ప్రభుత్వం పరిశ్రమలు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం లోని వి కన్వెన్షన్ లో గెయిల్ సంస్థ సి ఎస్ ఆర్ నిధులు 30 లక్షలతో దివ్యాంగులకు సహాయ పరికరాలు అందించేందుకు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్సీ సోము వీరాజు సంయుక్తంగా శిబిరాన్ని ప్రారంభించారు. నాలుగు రకాల సహాయ పరికరాలు అందించేందుకు దివ్యాంగుల నుంచి బ్యాటరీ ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు వాకింగ్ స్టిక్స్ కోసం నమోదు ప్రక్రియ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గెయిల్ సంస్థ పరికరాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అవసరమైన వారికి ఉపయోగపడేలా సి ఎస్ ఆర్ నిధులను ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించవలసిన అవసరం ఉందన్నారు ఈ నిధులను సమకూర్చడంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ చేసిన కృషిని మంత్రి అభినందించారు. రానున్న పుష్కరాలకు సంబంధించి మున్సిపాలిటీలలో 2000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గేయల్ చీఫ్ జనరల్ మేనేజర్ శివకుమార్ డిజిఎం హెచ్ఆర్ డివి ప్రభాకర్ జిఎం పోతయ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల చేరువలో రిజిస్ట్రేషన్ సేవలు

రంగరాయ వైద్య కళాశాలలో ఏపీఎంసీ జిల్లా స్థాయి శిబిరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అక్టోబర్ 3 (ప్రభాతవార్త): వైద్యులకు రిజిస్ట్రేషన్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో రెండు రోజుల జిల్లా స్థాయి రిజిస్ట్రేషన్ శిబిరం శనివారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషాకిరణ్ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎంసీ చైర్‌పర్సన్ డా. గర్లపాటి నందకిశోర్ మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ సేవల కోసం వైద్యులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యులు తమ రిజిస్ట్రేషన్లను సకాలంలో పునరుద్ధరించుకోవడంతో పాటు అదనపు విద్యార్హతలను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం శిబిరంలో తొలి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని సీనియర్ వైద్యుడికి అందజేశారు. అక్టోబర్ 3, 4 తేదీల్లో రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ, పునఃరిజిస్ట్రేషన్, పీజీ, అదనపు విద్యార్హతల నమోదు, వైద్యుల సైన్అప్ తదితర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సేవలు పొందాలనుకునే వైద్యులు ముందుగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులు, అవసరమైన ఫొటోలతో పాటు రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ, పునఃరిజిస్ట్రేషన్‌కు హెచ్‌పీఆర్ ఐడీ తప్పనిసరని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎంసీ సభ్యులు డా. కేశవరావు బాబు, వైద్యులు డా. చిట్ల కిరణ్, డా. జి.ఎస్. మూర్తి, డా. ఆర్.ఆర్.కె. రాజు తదితరులు పాల్గొన్నారు. అతిథులను ఘనంగా సత్కరించారు. అక్టోబర్ 4న కూడా శిబిరం కొనసాగనున్నందున కాకినాడ, పరిసర ప్రాంతాల వైద్యులు సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ కాకినాడ శాఖ కార్యదర్శి డా. ఎస్.సీహెచ్.ఎస్. రామకృష్ణ కోరారు.

స్థానిక ఎన్నికలకు ముందు రౌడీ షీటర్లపై

బైండోవర్ కేసులు..

పోలింగ్ కేంద్రాలపై ప్రధాన దృష్టి... జిల్లా ఎస్పీ చక్రవర్తి

రాజవొమ్మంగి, అక్టోబర్ 03, ప్రభాత వార్త స్థానిక ఎన్నికలకు ముందస్తుగా రౌడీషీటర్లపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ చక్రవర్తి రాజవొమ్మంగి సి. ఐ. సన్యాసినాయుడుకి సూచించారు. శనివారం సాయంత్రం రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు దాడి చేసిన పాత పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. దూసరపాము యంపిపి పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కూడా చూసారు. ఈసందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ పోలవరం జిల్లాలో స్థానిక ఎన్నికల్లో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రధానంగా దృష్టిని సారించినట్లు వెల్లడించారు. ఎన్నికల్లో అల్లర్లు చేసే వారిపై కూడా నిఘా ఉంటుందన్నారు. జూద క్రీడ లను ఉపేక్షించేది లేదన్నారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డబ్బుకు పదిరెట్టు వస్తుందని ఫోన్ సందేశాలకు ఆశపడితే మోసపోతారన్నారు. డిజిటల్ అరెస్టులు పోలీసులు చేయరని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్, షీట్ బెల్ట్ ను తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సి. ఐ. సన్యాసినాయుడు, ఎస్. ఐ. వెంకట్రాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు--మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో తప్పిన పెను ప్రమాదం

అదుపుతప్పి సేఫ్టీ వాల్‌ను ఢీకొన్న బస్సు --- విద్యార్థులు సురక్షితం

చింతూరు, అక్టోబర్ 3 (ప్రభాత వార్త): చింతూరు--మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో శనివారం పెను ప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరంలోని ఓ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు, విద్యార్థినులు చింతూరు మండలం మోతుగూడెం సమీపంలోని పొల్లూరు జలపాతాలను సందర్శించేందుకు బస్సులో బయలుదేరారు. చింతూరుకు సుమారు 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న 'చైనా వాల్'గా పిలిచే ప్రమాదకర మలుపు వద్ద బస్సు ఇంజన్ అకస్మాత్తుగా ఆగిపోయింది. దీంతో బస్సు అదుపుతప్పింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి సేఫ్టీ వాల్‌ను ఢీకొట్టి బస్సును నిలిపివేశారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సు లోయలోకి దూసుకెళ్లకుండా ఆగిపోయింది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులు, విద్యార్థినులు అందరూ సురక్షితంగా బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న బస్సు యాజమాన్యం మరో బస్సును అక్కడికి రప్పించి, విద్యార్థులందరినీ సురక్షితంగా రాజమహేంద్రవరానికి తరలించింది.

సొంతింటి కల నెరవేర్చుకునేందుకు

క్రెడాయ్ హోమ్ ఎక్స్‌పో

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి ఎక్స్‌పోలు అవసరం: మంత్రి నారాయణ

రెండో రోజు శనివారం కూడా సందర్శకులతో పోటెత్తించిన క్రెడాయ్ హోమ్ ఎక్స్పో

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబర్ 3, ప్రభాత వార్త, సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు అవసరమైన అన్ని విభాగాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి క్రెడాయ్ హోమ్ ఎక్స్‌పో నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ అన్నారు. ఇలాంటి ఎక్స్‌పోలను ప్రతి జిల్లాలో నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక జె.ఎన్. రోడ్డులోని చెరుకూరి వీర్రాజు, సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో క్రెడాయ్ రాజమహేంద్రవరం చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హోమ్ ఎక్స్‌పో' రెండో రోజు శనివారం సందర్శకులతో పోటెత్తింది. ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ హాజరై ఎక్స్‌పోలోని వివిధ స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా క్రెడాయ్ నిర్వాహకులు మంత్రిని సన్మానించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి మరింత వేగవంతమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక ప్రగతికి చేపడుతున్న చర్యల్లో భాగంగా రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయడంతో పాటు క్రెడాయ్ ప్రతినిధులు, ఇతర వర్గాలతో చర్చించి పలు సంస్కరణలు అమలు చేస్తున్నామని చెప్పారు. నిర్మాణ రంగానికి అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఆన్‌లైన్ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన అన్ని పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే భవనాలు, లే అవుట్లకు 24 గంటల్లో అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టామన్నారు. మున్సిపల్ సంస్కరణల కారణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.800 కోట్ల నిధులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, బీజేపీ నాయకుడు కంటిపూడి సర్వారాయుడు తదితరులు పాల్గొన్నారు. క్రెడాయ్ రాష్ట్ర చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, రాజమహేంద్రవరం చాప్టర్ చైర్మన్ సూరవరపు శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ మన్యం సంతోష్ ఫణికుమార్, జనరల్ సెక్రటరీ చల్లా బాల మురళీకృష్ణ, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి

క్షేత్రస్థాయి పరిశీలన

రంపచోడవరం, అక్టోబరు 3: ప్రభాతవార్త. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని సత్వర పరిష్కారం చూపేందుకు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ శనివారం రంపచోడవరం మండలంలో పర్యటించారు. వేములకొండ పంచాయతీ కాకవాడతో పాటు లంకపాకలు, యర్లమామిడి, రాకోట, చిలకవీధి, సూర్లవాడ, వేములకొండ, వెట్టిచేలకవీధి, డబ్బవలస గ్రామాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్, 1100 టోల్‌ఫ్రీ నంబర్, 'మీకోసం' పోర్టల్ ద్వారా అందిన అర్జీలపై క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. అర్జీదారులతో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకుని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, గ్యాస్ సరఫరా, ఆశా పోస్టు, ఆర్ఓ ప్లాంట్లు, వీధి దీపాలు, రహదారులు తదితర సమస్యలను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులతో ఆత్మీయ ముచ్చట

కాకవాడలోని గిరిజన సంక్షేమ శాఖ జీటీడబ్ల్యూ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి చదువు, విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకుని చర్యలు చేపట్టాలని సూచించారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఈ నెల 8న కాకవాడలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 'ఆదివాసి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణం, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వీధి దీపాలు, రవాణా తదితర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేసి, కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్‌కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రుక్మండయ్య, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పి. సరిత, తహసీల్దార్ సిహెచ్. బాలాజీ, సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎంపి హరీష్ మాధుర్‌ను అభినందించిన కె ఆర్ఎస్ఎస్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,అక్టోబర్3,ప్రభాతవార్త కోనసీమ వాసులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రైల్వే లైన్ కు రాష్ట్రప్రభుత్వం తన 25శాతం వాటాలో తొలివిడతగా 100 కోట్ల రూపాయలు కేటాయిస్తూ జీ వో విడుదల చేసేందుకు ఎంతో కృషి చేసిన ఎం పి హరీష్ మాధుర్ ను కె ఆర్ ఎస్ ఎస్ అభినందించింది. శనివారం సాయంత్రం స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం పి ని ఆయన ఆఫీస్ లో కలుసుకుని శాలువా, పూల దండలతో సత్కరించారు. త్వరగా భూసేకరణ పూర్తిచేసేలా చూడాలని చర్యలు తీసుకోవాలని ఎం పి ని కోరారు. ఎం పి మాధుర్ మాట్లాడుతూ, భూసేకరణకు సంబంధించి తాను ఇప్పటికే అధికారులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పాటు, కేంద్ర నిధులు కూడా రైల్వే ప్రాజెక్ట్ కు విడుదల అయ్యేలా తాను కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కూడా కె ఆర్ ఎస్ ఎస్ ధన్యవాదములు తెలియజేసింది. ఎం పి హరీష్ ను కలిసిన వారిలో కె ఆర్ ఎస్ ఎస్ కన్వీనర్ డాక్టర్ ఇ. ఆర్. సుబ్రహ్మణ్యం, కె ఆర్ ఎస్ ఎస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం ఎల్ సి కుడుపూడి సూర్యనారాయణ రావు, వంకాయల రాజా, పోలిశెట్టి శివాజీ, ఎరగర్త వెంకటేశ్వరరావు, జీ వి ఎస్ కృష్ణారావు తదితరులు ఉన్నారు.

యలమంచిలి వాసి హత్య కేసు దర్యాప్తు

అల్లవరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,అక్టోబరు3,ప్రభాతవార్త గత 10 రోజుల క్రితం అనకాపల్లి జిల్లా యలమంచిలికి చెందిన వ్యక్తి అల్లవరం పోలీసు స్టేషన్ పరిధిలో దారుణంగా హత్యకు గురైన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తును అధికారికంగా అల్లవరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.ఈ హత్య కేసులో మొత్తం ఐదుగురు ముద్దాయిలు ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. వీరిలో ఇప్పటివరకు ఒకరిని పోలీసులు అరెస్ట్ చేయగా, మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు. కేసు అల్లవరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో, ఇకపై దర్యాప్తును ఇక్కడి నుంచే వేగవంతం చేయనున్నారు. పరారీలో ఉన్న మిగతా నలుగురు నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని, త్వరలోనే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని రూరల్ ఇంచార్జి సీఐ వీరబాబు తెలిపారు. హత్యకు గల పూర్తి కారణాలు, ఇతర వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని వెల్లడించారు.

సీతారామ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

శంఖవరం, అక్టోబర్3, ప్రభాతవార్త మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని చాటుతూ కత్తిపూడి, కొత్తూరు గ్రామాల మధ్య ఉన్న పుంత రోడ్డులో శనివారం భారీ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. సీతారామ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలకు చెందినఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉదయం నుండే పుంత రోడ్డుకు చేరుకుని రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, చెత్తాచెదారాన్ని తొలగించి రోడ్డును శుభ్రం చేశారు. విద్యార్థులు జేసీబీలు లేకుండా స్వయంగా చేతులతోనే పారలు, కొడవళ్లతో శ్రమదానం చేయడం స్థానికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు అక్కారావు, వెంకటేశ్వరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన జయంతి సందర్భంగా కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనే ఉద్దేశంతో ఈ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టాం. పుంత రోడ్డులో పిచ్చి మొక్కల వల్ల రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని ఎన్ఎస్ఎస్ టీం ముందుకు వచ్చింది. సేవే మా లక్ష్యం" అని తెలిపారు. ప్రిన్సిపల్ వీరబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే గ్రామాల్లో వైద్య శిబిరాలు డోర్ టు డోర్ జనాభా గణన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఏడాది ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. రోడ్డు శుభ్రం కావడంతో రైతులు, స్థానికులు విద్యార్థులను, కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు.

వాడపల్లి వెంకన్న సన్నిధిలో భక్తజన సంద్రం...

ఒకే రోజు 95 వేల మందికి పైగా భక్తుల దర్శనం..

రూ.65 లక్షలకు పైగా ఆదాయం.



ఆత్రేయపురం, అక్టోబర్, 03 (ప్రభాత వార్త). ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ మాడవీధులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. వేకువజామున ప్రారంభమైన దర్శనాలు రాత్రి 10 గంటల వరకు కొనసాగాయి. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక దర్శన సదుపాయాలు కల్పించడంతో పాటు, లొల్ల వంతెన నుంచి ఆలయం వరకు ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల కోసం వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, తాగునీరు, చిన్నారులకు పాలు, బిస్కెట్లు అందుబాటులో ఉంచారు. ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు వైద్య శిబిరాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అన్నదానశాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శనివారం 95 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 25 వేల మందికి పైగా అన్నప్రసాదం స్వీకరించారు. వివిధ సేవల ద్వారా ఆలయానికి రూ.65 లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు నల్లం సూర్య చక్రధరరావు వెల్లడించారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు, సినీనటుడు జీవన్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. వాడపల్లి వెంకన్న క్షేత్రం మహిమాన్వితమైనదని, స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.భక్తులకు సేవలందించడంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్లు కుమార్, మనోజ్, వర్మ, జూనియర్ అసిస్టెంట్లు వై. శ్రీనివాస్, వరప్రసాద్, గ్రామస్తులు ఏపుగంటి సుబ్బారావు, ఏపుగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,అక్టోబరు3,ప్రభాతవార్త అల్లవరం మండలం గోడి గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ పార్టీకి చెందిన వివిధ విభాగాల్లో బాధ్యతలు స్వీకరించిన కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ తరఫున వివిధ బాధ్యతలు స్వీకరించిన కార్యకర్తలందరికీ ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పించడంతో పాటు వారి భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపడుతోందన్నారు. వైఎస్ఆర్సీపీ కార్యకర్తలకు ఐడీ కార్డు ద్వారా రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే విధానాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని ఇజ్రాయిల్ తెలిపారు. దీని ద్వారా ప్రతి కార్యకర్తకు కొండంత బలాన్ని ఆసరాను చేకూర్చాలని,పార్టీ కార్యకర్తల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో బాధ్యతలు స్వీకరించిన ప్రతి కార్యకర్త తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికల్లో కూడా కార్యకర్తలు తమ తమ పరిధిలో ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. పార్టీ కార్యకర్తలే వైఎస్ఆర్సీపీకి బలమని, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోడి వైఎస్ఆర్సిపి పార్టీ గ్రామ కమిటీ సెక్రటరీ రేవు శ్రీనివాసరావు, జల్లి ఏడుకొండలు, కుక్కల అర్జునరావు, రొక్కాల వెంకట సత్యనారాయణ మూర్తి, రొక్కాల సత్యనారాయణ (విజయ్), తోట చిట్టిబాబు, ముడకల వివి సత్యనారాయణ, ఉప్పే శ్రీనివాసరావు, కడలి సీతా మహాలక్ష్మి, కందికట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెటవర్క్‌ను మరింత పట్టిష్టవంతంగా చేయాలనుకుంలోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పోలవరం జిల్లాలోని వివిధ ప్రాంతాలలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గల వారికి న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది."

అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్, డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు
రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం, గుత్తేడు.

ఇంటర్వ్యూలకు ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు.

'వార్త' ఆఫీస్, రాజమహేంద్రవరం
వివరములకు: 9666685998, 9000700838
నెంబర్లను సంప్రదించగలరు

CREDAI RAJAMAHENDRAVARAM PRESENTS
Premium Sponsor RAJAHMUNDRY STEELS (SINCE : 1963 ANDHRA PRADESH)
Title Sponsor Kantipudi STEELS
Platinum Sponsor SP Raju INFRA
మీ కోసం మన రాజమండ్రిలో... 02, 03 & 04 అక్టోబర్ 2026
CREDAI 6th HOME EXPO 2026
ప్రవేశం ఉచితం 9AM - 9PM
02, 03 & 04th OCTOBER 2026
హోమ్ ఎక్స్‌పో ప్రారంభం ది. 02-10-2026 శుక్రవారం ఉదయం 9 గంటలకు
చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్, J.N.రోడ్, రాజమహేంద్రవరం.
ముఖ్య అతిథులు
శ్రీ పొంగూరు నారాయణ గారు | శ్రీ కందుల దుర్గేష్ గారు | శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు
గౌరవ అతిథులు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు | శ్రీ సోము వీర్రాజు గారు | శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు
శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు | శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి గారు | శ్రీ పెందుర్తి వెంకటేష్ గారు
ఆహ్వానితులు
బుడిగ శ్రీనివాస్ | సూరవరపు శ్రీనివాస కుమార్ | మన్యం సంతోష్ ఫణికుమార్
చల్లా బాలమురళీకృష్ణ | కర్రి సోమ శేఖర్ రెడ్డి | మన్నె సుబ్బారావు
CREDAI, RAJAMAHENDRAVARAM EXECUTIVE COMMITTEE

ఎమ్మెల్యే గారూ... గాంధీనగర్ అభివృద్ధి చేయండి.

-గాంధీనగర్ ప్రజల వినతి.

తాళ్లరేవు, అక్టోబర్ 03 (ప్రభాత వార్త): పలు దశాబ్దాలుగా తాళ్లరేవు పంచాయతీ గాంధీనగర్ గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పటికైనా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గాంధీనగర్ వాసులు ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కు మొరపెట్టుకున్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీనగర్ గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేయడానికి వచ్చిన ఎమ్మెల్యేతో ఆ గ్రామస్తులు మాట్లాడారు. గత పాలకుల పరిపాలనలో ఎటువంటి నిధులు ఆ గ్రామానికి కేటాయించలేదని తెలిపారు. ఆ గ్రామం మెయిన్ రోడ్డుకు పక్కనే ఉన్నప్పటికీ డ్రైనేజీ, ఇతర మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని, గ్రామంలో ఇంటర్నల్ డ్రైన్ లేని దీనివల్ల వర్షం వచ్చినప్పుడు ముంపు ప్రాంతం గా మారుతుందని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సానుకూలంగా స్పందించారు. అయితే దీనిపై స్థానిక కూటమి నాయకులు శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు టిడిపి కట్టుబడి ఉంది

-బీసీలకు ద్రోహం చేస్తూ 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన జగన్- ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, ఆగస్టు03, (ప్రభాతవార్త) బీసీలకు రాజకీయాల్లో గుర్తింపు గౌరవాన్ని తెచ్చింది తెలుగుదేశం పార్టీయేనని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు తొలిసారిగా రాజకీయాల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే రాజమండ్రి చంద్రబాబు నాయుడు 34 శాతానికి పెంచారన్నారు. 1995 చేశారని 7నుంచి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకు 34 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉండేవన్నారు. జగన్మోహన్ రెడ్డి రాజులు శాఖ 34 శాతం రిజర్వేషన్ల 24 శాతానికి తగ్గించివేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలే వెన్నముక అని ఆ దురాగతానికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పాల్పడిందన్నారు 10 శాతం రిజర్వేషన్లకు కోత పెట్టడం ద్వారా బీసీల హక్కులను కాలరాసిందన్నారు. దానితో 16,800 మంది బీసీ వర్గాలకు చెందిన నాయకులు స్థానిక సంస్థల్లో అవకాశాలు కోల్పోవడం జరిగిందన్నారు వైసిపి కోత పెట్టిన బీసీ రిజర్వేషన్లు పునరుద్ధరించి బీసీలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ఎన్డిఏ కూటమి తరుపున తెలుగుదేశం పార్టీ తిరిగి 34 శాతం రిజర్వేషన్లు చేస్తున్నట్లు స్థానిక సంస్థల్లో కల్పించడానికి కృషి చేస్తుంటే వైసిపి పార్టీ హైకోర్టుకు వెళ్లి దొడ్డిదారిన మరలా బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని బీసీలకు న్యాయం చేయాలన్న చిత్తశుద్ధి వైసిపికి లేదన్నారు కల్పించిన రిజర్వేషన్లను సైతం హైకోర్టుకు వెళ్లి అడ్డుకోవడం దారుణం అన్నారు దీనిపై సుప్రీంకోర్టు తలుపు తట్టి బీసీలకు న్యాయం జరిగేలా తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం సిద్ధపడిందని తెలియజేశారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీ వర్గాలు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా న్యాయం చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు దీనికోసం ఎటువంటి రాజీలేని పోరాటానికైనా తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందన్నారు రేపు జరగబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 34 శాతం అమలు జరిగేలాగ తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు

శ్రీ ఉమా మందేశ్వర(శనీశ్వర)స్వామి వారికి తైలాభిషేకములు

-స్వామి వారికి రూ 3.21 లక్షల ఆదాయం

కొత్తపేట, ఆగస్టు 03, (ప్రభాతవార్త) మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పురాణ ప్రసిద్ధిగాంచిన శ్రీ ఉమా మందేశ్వర (శనీశ్వర) స్వామివారికి శనివారం పర్వదినాన్ని పురస్కరించుకుని తైలాభిషేకములు సర్వదర్శనములు ప్రత్యేక పూజలు భక్తుల నిర్వహించారు ధర్మాదాయ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అలాగే ఆలయ కార్య నిర్వాహణ అధికారి దారపురెడ్డి సురేష్ బాబు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు స్వామి వారికి పలు పూజలు ప్రత్యేక పూజలు ద్వారా మొత్తం రూ 3 లక్షల 21 వేల 064 ఆదాయం వచ్చినట్లు ఈవో సురేష్ బాబు తెలిపారు

పాదగయ వెనుక గుర్తు తెలియని మృతదేహం

-55--60 ఏళ్ల వ్యక్తి మృతి.. చేతిపై'రాజు'పచ్చబొట్టు

పిఠాపురం, అక్టోబర్ 3 (ప్రభాతవార్త) పాదగయ వెనుక ఉన్న శ్మశాన వాటిక విశ్రాంత భవనంలో సుమారు 55--60 ఏళ్ల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమయింది. భవనములో వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని గుర్తించిన వారు పిఠాపురం టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి ఆచూకీ, వివరాలు తెలియరాకపోవడంతో గుర్తింపునకు చర్యలు చేపట్టారు.మృతుడి కుడిచేతి దండపై 'రాజు' అనే పచ్చబొట్టు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నీలం రంగులో తెలుపు రంగు అడ్డగీతలు ఉన్న చొక్కా, నలుపు రంగు ట్రాక్ ప్యాంటు, నలుపు రంగు అండర్‌వేర్ ధరించి ఉన్నట్లు వివరించారు. మృతుని వయసు సుమారు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.మృతుడి గురించి, ఆయన కుటుంబ సభ్యులు లేదా బంధువుల ఆచూకీపై ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే పిఠాపురం టౌన్ పోలీసులను సంప్రదించాలని కోరారు. పిఠాపురంసీఐ,9240796523, టౌన్ ఎస్ఐ,9240796560, 9240764545 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. గుర్తింపు కోసం మృతుడి వివరాలను పరిశీలిస్తున్నట్లు పిఠాపురం ఎస్ఐ.జి.వి సత్యనారాయణ తెలిపారు.

ఆర్కే బీచ్‌లోని ఎయిర్‌క్రాఫ్ట్, సబ్‌మెరైన్ మ్యూజియాలను సందర్శించిన 110 మంది విద్యార్థులు.

అడ్డతీగల, అక్టోబర్ 03, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల (అడ్డతీగల) విద్యార్థులు ఈరోజు శనివారం వైజాగ్ నగరాన్ని సందర్శించారు. ఉదయం 5 గంటలకు అడ్డతీగల నుండి బయలుదేరిన 110 మంది విద్యార్థులు, ఉదయం 11 గంటలకు విశాఖపట్నం చేరుకున్నారు. ఆర్కే బీచ్ ప్రాంతంలో ఉన్న ప్రముఖ నౌకాదళ మరియు వ్యోమగామి మ్యూజియాలను వారు సందర్శించారు. అందులో ఉన్న ఐఎన్ఎస్ 312 ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం, tu-142 మ్యూజియం, ఐఎన్ఎస్ హంసతో పాటు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ నమూనా విమానాలు విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. పూర్వకాలం నాటి యుద్ధ సామాగ్రి మరియు వైమానిక దళ విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరంగా వివరించారు. అనంతరం ఆర్కే బీచ్‌లో ఉన్న 'కురుసుర' సబ్‌మెరైన్ మ్యూజియాన్ని సందర్శించారు. అందులోని ఇంజిన్ భాగాలు, పరికరాలు మరియు జలాంతర్గామి నిర్మాణ విశేషాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ఎక్స్‌పోజర్ విజిట్ ద్వారా విద్యార్థులు అనేక నూతన విషయాలను అధ్యయనం చేశారు. ఈ విద్యా యాత్రలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ప్రభాకరరావు, వైస్ ప్రిన్సిపాల్ డి. ముత్యాల, ఉపాధ్యాయులు సత్య శ్రీనివాస్, సంపదరావు, పెదకాపు, విద్యార్థులు పాల్గొన్నారు.

బకాయిలపై ఎన్ఆర్‌హెచ్‌ఎం ఉద్యోగుల గళం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,అక్టోబరు3,(ప్రభాతవార్త): ఎన్ఆర్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు బకాయి వేతనాలు,పీఎఫ్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఫార్మసిస్టులు,ల్యాబ్ టెక్నీషియన్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లు,ఎఎన్ఎం,స్టాఫ్‌నర్సులు పాల్గొన్నారు. ముమ్మిడివరం పోలమ్మచెరువు అర్బన్ హెల్త్ సెంటర్లో 17 ఏళ్లుగా కాంట్రాక్టు ఫార్మసిస్టుగా పనిచేస్తున్న వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ..తనకు ఐదు నెలల వేతనాలు,17 నెలల పీఎఫ్ బకాయి ఉందని తెలిపారు.కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.కల్తీ ఆహార పదార్థాలు,ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని,హోటళ్లలో ఆహార నాణ్యతపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రతి హోటల్‌లో అరటికులకు వినియోగించే ఆహార కల్పించాలని కోరారు.సమస్యలు పరిష్కరించకపోతే అమరణ నిరాహార దీక్ష చేపడతామని సత్యనారాయణ తెలిపారు.

క్షేత్రస్థాయి ప్రజా ఫిర్యాదులకు వేగంగా పరిష్కారం చూపాలి..

-పెద్దాపురంలలో నిర్వహించిన ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమానికి 32 అర్జీలు..- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

పెద్దాపురం,అక్టోబర్ 03 (ప్రభాత వార్త) ఒక నెల –ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద అందిన అర్జీలను వేగంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దాపురం నియోజకవర్గం స్థాయిలో పెద్దాపురం మండలం ఎంపీడీవో నిర్వహించిన 'ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రజల నుంచి అర్జీలు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు క్షేత్రస్థాయిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారించే లక్ష్యంతో ఒక నెల –ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమాని నిర్వహించడం జరుగుతుందన్నారు. నెలలో ఒక నియోజకవర్గం చొప్పున నాలుగు వారాలపాటు ఆ నియోజకవర్గంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో ఒక నెల –ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద నేటితో వరుసగా నాలుగు వారాలపాటు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కింద అందిన అర్జీల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, వెగంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.వివిధ శాఖల్లో నమోదు అయిన అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజా సమస్యలకు సంతృప్తికరమైన పూర్తి పరిష్కారం అందించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 32 అర్జీలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఇవన్నీ కూడా ప్రధానంగా భూవివాదాలు, రీసర్వేలో గతంలో జరిగిన సమస్యలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లు, తాగు నీరు, వ్యవసాయం అంశాలపై వచ్చాయన్నారు. వీటితోపాటు గత మూడు వారాలుగా నమోదైన వాటన్నింటినీ అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులు పరిశీలించి, నిర్దిష్ట సమయంలోపు తగు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో పి.కృష్ణ మూర్తి, డీడీవో కె.స్వప్న, ఇతర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం మండలం ప్రత్యేకధికారి శ్రీ లలిత, ఎంపీడీవో కెవీ. సూర్యనారాయణ, తహసీల్దార్ పి.శ్రీనివాసు, నియోజకవర్గంలోని ఇతర మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపాలెం గ్రామంలో అంగనవాడి పోషణ మహోత్సవాలు

అడ్డతీగల అక్టోబర్ 03, ప్రభాతవార్త అడ్డతీగల మండలం కొత్తపాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో సూపర్ వైజర్ పి.అరుణ లత ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవాలు మరియు పోషణ మాసోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా లబ్ధిదారులైన గర్భిణీలు,బాలింతలు మరియు 7 నెలలు నుంచి 3 సంవత్సరం లోపు పిల్లల తల్లులు కు, 3 సంవత్సరం నుంచి 6 సంవత్సరం లోపు పిల్లలు తల్లులు కు మరియు కుటుంబ సభ్యులకు, ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలు గురించి, పోషకాహారం, ఆరోగ్యం గురించి, అంగన్వాడీ లో జరిగే కార్యక్రమాలు గురించి వివరించి చెప్పడం జరిగింది, అదేవిధంగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా విచ్చేసిన మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి, తల్లులను ఉద్దేశించి కొన్ని ముఖ్య విషయాలు మరియు బాల్య వివాహాలు గురించి చెప్పడం జరిగింది,అంతేకాకుండా ఇద్దరు గర్భిణీ లకు శీ మంతాలు కూడా చేయడం జరిగింది..ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ పి.అరుణ లత, కొత్త పాలెం అంగన్వాడీ టీచర్ జై.పార్వతి, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జర్తా వెంకట రమణ రెడ్డి అరకు పార్లమెంట్ కోఆర్డినేటర్ తోకల సత్తిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కట్ట శ్రీను, గజ్జి వెంకటరమణ, మరియు కొత్త పాలెం గ్రామస్తులు, లబ్ధిదారులు పిల్లలు పాల్గొన్నారు...

ఘనంగా ఆదివాసి యూత్ వినాయక మహా అన్నసంతర్పణ

అడ్డతీగల, అక్టోబర్ 03, ప్రభాతవార్త అడ్డతీగల మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న ఆదివాసి భవనం వద్ద 'ఆది వినాయక యూత్' ఆధ్వర్యంలో మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడ్డతీగల గ్రామాంచలంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ మహా అన్నసంతర్పణకు కంబాల శ్రీనివాసరావు ?10,000/– విరాళంగా అందించారు. వీరితో పాటు స్థానిక వ్యాపారస్తులు, ఉద్యోగులు, గ్రామ పెద్దలు తమ వంతు సహాయ సహకారాలు అందించారు.యూత్ కమిటీ అధ్యక్షులు బేలెం వెంకటేష్, పల్లాల రాహుల్ సత్యానంద రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

తల్లి.. బిడ్డ ఆరోగ్యంపై అంగన్వాడీ అవగాహన

పిఠాపురం, అక్టోబర్ 3 (ప్రభాతవార్త) తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంచడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల సేవలను ప్రతి కుటుంబానికి చేరువ చేసే లక్ష్యంతో ఫ కీరుద్దీన్‌పాలెం దళితపేటలో శనివారం అంగన్వాడీ ఉత్సవాన్ని నిర్వహించారు. పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్.లక్ష్మి, సీడీపీఓ సీహెచ్ఎస్‌కే దుర్గాదేవి ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ బి.రాణి ఆధ్వర్యంలో ఉత్సవం జరిగింది. అంగన్వాడీల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను ప్రజలకు వివరించారు. అంగన్వాడీ కార్యకర్తల సేవలను గుర్తించి ప్రోత్సహించడమే ఉత్సవాల ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 7 వరకు అంగన్వాడీ ఉత్సవాలు కొనసాగనున్నాయి.

జడ్ రాగంపేట సిహెచ్సికి స్వచ్ఛాంద్ర స్వర్ణాంధ్ర అవార్డు

గండేపల్లి, అక్టోబర్ 3. ప్రభాత వార్త రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమము లో భాగంగా గండేపల్లి మండలం జెడ్ రాగంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవార్డ్ కి ఎంపిక చేయడం జరిగింది.జిల్లా అధికారుల పర్యవేక్షణలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పరిసరాల పరిశుభ్రతను,ఆసుపత్రి ఆవరణలో ఉన్న గార్డెన్,ఆసుపత్రి లో పరిశుభ్రతను,బయోమెడికల్ వేస్ట్ మెయింటెనెన్స్ మరియు ఆసుపత్రి లో రోగులకు అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిగణలోకి తీసుకుని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఈ అవార్డ్ కి ఎంపిక చేసి, సిహెచ్ సూపరింటెండెంట్ టి ప్రణీత్ కు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కలెక్టర్ హరేందిర ప్రసాద్,కుడా చైర్మన్ తలాట సత్యం, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, తదితరుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

అంతర్జాతీయ అహింసా దినోత్సవం సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయంలో వక్తృత్వ పోటీలు.



గండేపల్లి. అక్టోబర్ 3. ప్రభాతవార్త విద్యార్థులలో శాంతి, అహింస, సత్యం, సామాజిక బాధ్యత వంటి విలువలు పెంపొందించే లక్ష్యంతో, ఆదిత్య విశ్వవిద్యాలయం నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ (ఖ=జ) అంతర్జాతీయ అహింసా దినోత్సవం మరియు గాంధీ జయంతి సందర్భంగా వక్తృత్వ పోటీ నిర్వహించింది. జాతిపిత మహాత్మా గాంధీ అహింసా సూత్రాల ప్రాముఖ్యత, నేటి ప్రపంచంలో వాటి ఆవశ్యకత పై తమ అభిప్రాయాలు, ఆలోచనలు వ్యక్తపరచడానికి ఈ పోటీ విద్యార్థులకు ఒక అవకాశాన్ని కల్పించింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని, గాంధీ విలువలపై అవగాహనను ప్రదర్శించారు. ఈ పోటీకి వై. శశికళ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఆమె పోటీలో పాల్గొన్నవారిలో ప్రసంగంలోని విషయం, ప్రసంగ శైలి, స్పష్టత, ఆత్మవిశ్వాసం, మొత్తం ప్రదర్శన ఆధారంగా మూల్యాంకనం చేశారు. పోటీ విజేతలు: మొదటి బహుమతి: పి. నిహాల్, రెండవ బహుమతి: క్షైవ్ న్యాషా మన్యాని మరియు మూడవ బహుమతి: వి. అలేఖ్య. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరినీ విశ్వవిద్యాలయం అధికారులు అభినందించారు మరియు అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన విజేతలకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం యువతరంలో శాంతి, సహనం, పరస్పర గౌరవం మరియు అహింసను ప్రోత్సహించాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమంలో ప్రధాన గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్ మరియు గ్రంథాలయం సిబ్బంది వెంకట్, సుజాత, రవిబాబు, లక్ష్మణ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు

వీఆర్ఏల నిరసనతో హోరెత్తిన ఆలమూరు

-కళ్లకు గంతలు, చెవుల్లో పువ్వులతో వినూత్న నిరసన..



ఆలమూరు అక్టోబర్ 3 (ప్రభాతవార్త)తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలంటూ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం శనివారంతో 18వ రోజుకు చేరుకుంది. ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ధర్నా చౌక్ వద్ద మండల వీఆర్ఏలు కళ్లకు నల్ల గంతలు కట్టుకుని, చెవుల్లో పువ్వులు పెట్టుకుని ప్రభుత్వంపై వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ మాట్లాడుతూ... పక్క రాష్ట్రమైన తెలంగాణలో వీఆర్ఏలకు అమలు చేస్తున్నట్లే ఇక్కడ కూడా పే స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని, అలాగే వివిధ కారణాలతో మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లోని ఒకరికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ కోరికలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కె. శివరామారావు,ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారు నాగేశ్వరరావు, కోశాధికారి కుందేటి శ్రీనుతో పాటు సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిది వెంకటాద్రి, బూరిగ మంగాలక్ష్మీ, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మీ, షేక్ బషీర్ బిబి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ పిలుపు.

మామిడికుదురు. అక్టోబర్03 (ప్రభాతవార్త) స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ పిలుపునిచ్చారు. మామిడికుదురు మండలం గోగన్నమఠంలో పార్టీ సీనియర్ నేత భూపతిరాజు సత్తిబాబురాజు ఆధ్వర్యంలో,మండల శాఖ అధ్యక్షులు బొలిశెట్టి భగవాన్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి సమావేశం జరిగింది. గత ఐదేళ్ల కాలంలో వైఎస్సార్ సీపీ తరపున విజయం సాధించి ప్రజలకు విశేష సేవలందించిన మాజీ ఎంపీపీ కుసుమ వనజకుమారి,మాజీ జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు,పలువురు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సొసైటీ చైర్మన్లను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.అనంతరం పార్టీ శ్రేణులకు ఐడీ కార్డులను అందజేశారు.ఇదే వేదికపై కో–ఆర్డినేటర్ పుట్టిన రోజును పురస్కరించుకుని, పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేస్తున్న పాముల రాజేశ్వరీదేవి, విజయరంగారావు దంపతులను గజమాలలతో ఘనంగా సన్మానించారు.పార్టీని ముందుండి నడిపిస్తున్న భూపతిరాజు సత్తిబాబురాజును కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజోలు నియోజకవర్గ పరిశీలకులు దంగేటి రాంబాబు,పార్టీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్, కటకంశెట్టి ఆదిత్య, అడబాల బ్రహ్మాజీ, కట్టా శ్రీను,జక్కంపూడి వాసు, చిన రాజా, కంచర్ల శేఖర్,కాండ్రేగుల బాబి, సాగి నరసింహవర్మ, సాగి చిరంజీవిరాజు, సాగి సత్యనారాయణరాజు, ఎండీవై షరీఫ్,ఉచ్చుల విష్ణు,బండారు పండు, కంచి శ్రీరామ్, యెరుబండి సత్యనారాయణ, కొల్లాబత్తుల మున్నా, గూటం రాజేష్, భూపతి మహేంద్ర,దాకే చిరంజీవి,ముత్యాల శ్రీను, పాముల దేవీ ప్రకాష్,భూపతిరాజు సతీష్ రాజు తోపాటు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మాజీ ఎస్ఎంసి చైర్మన్ తోరం నాగరాజుకు ఘన సన్మానం

మామిడికుదురు.అక్టోబర్03(ప్రభాతవార్త) పాశర్లపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ తోరం నాగరాజుకు పాఠశాల యాజమాన్యం, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.వి.ఎస్.రమాదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమంజరిగింది. నాగరాజు తన పదవీకాలంలో పాఠశాల అభివృద్ధికి చేసిన అపారమైన సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. విద్యార్థుల తాగునీటి అవసరాల కోసం ప్రతిరోజూ 7 నుండి 8 వాటర్ టిన్లను తన సొంత ఖర్చులతో ఉచితంగా సరఫరా చేయడం ఆయన సేవా నిరతికి నిదర్శనమని ప్రశంసించారు. వీటితో పాటు స్కూల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ,వివిధ కార్యక్రమాలకు ఆర్థికంగా ఎంతో సహాయ సహకారాలు అందించారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్థలదాత రాయపరెడ్డి శ్రీనివాస్, సరస్వతి విగ్రహ దాత శ్రీ వేగి లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు పాల్గొని శ్రీ తోరం నాగరాజును దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.ఈ సభలో పాఠశాల సిబ్బంది,గ్రామ ప్రముఖులు విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

కాకినాడ రూరల్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త): తిమ్మాపురం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జరుగుతున్న 18వ శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మాదారపు తాతాజీ మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా గ్రామంలో సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సిద్ధి వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధి చోడిశెట్టి చక్రధర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు భారీ అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సిద్ధి వినాయకుడి ఆశీస్సులు పొందాలని కోరారు.

సర్వం త్యాగం చేస్తున్న పోలవరం నిర్వాసితులను కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుంది

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాధం - 3వ రోజు సైకిల్ యాత్ర విజయవంతం - నిర్వాసిత గ్రామాలలో నాయకులకు ఘన స్వాగతం

కూనవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ అని చెబుతున్న కూటమి ప్రభుత్వం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను తీవ్ర అన్యాయం చేస్తుందని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాధం అన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముంపు మండలాలైన ఎటపాక, కూనవరం, వి ఆర్ పురం, చింతూరు, మండలాలలో చేపట్టిన మోటారు సైకిల్ యాత్ర 3వ రోజు శనివారం కూనవరం మండలంలో పర్యటించడం జరిగింది. ఈ యాత్రలో ప్రతి నిర్వాసిత గ్రామాలలో ప్రజలు నాయకులకు పూలమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేపాక గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు లోకనాధం మాట్లాడారు. ప్రతీ నిర్వాసితుడికి న్యాయం జరిగే వరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పోలవరం నిర్వాసిత గ్రామాలలో నష్టపోయే రైతులకు, నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రామాలు తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎటపాక నుండి విజయవాడ వరకు నిర్వాసితుల సమస్యల కోసం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. దీని ఫలితంగా 10 గ్రామాలను ప్రయారిటీ గ్రామాలుగా గుర్తించి ప్యాకేజీ ఇస్తున్నారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా జీవో నెంబర్ 3 కు ప్రత్యామ్నాయంగా చట్టాన్ని తీసుకొస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పటికీ గిరిజనులకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. పోలవరం విలీన మండలాలలో అభివృద్ధి కరువైందని కనీసం రోడ్లు కూడా వేయటం లేదని, ఈ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఆయన విమర్శించారు. మోటార్ సైకిల్ ర్యాలీ మండలంలో అనేక గ్రామాలలో పర్యటించారు. ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు, లోతా రామారావు, పల్లపు వెంకట్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్, పూకెం ప్రదీప్, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య, నాగమణి, బాబు బొర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

'అమెజాన్ నౌ' అల్ట్రా ఫాస్ట్ డెలివరీ సేవను 120కి పైగా నగరాలకు విస్తరించిన అమెజాన్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, అక్టోబరు3,ప్రభాతవార్త. అమెజాన్ తన అల్ట్రా ఫాస్ట్ డెలివరీ సేవ అమెజాన్ నౌను భారతదేశవ్యాప్తంగా 120కి పైగా నగరాలకు వేగంగా విస్తరించినట్లు ప్రకటించింది. కేవలం రెండు వారాల్లోనే ఈ సేవ పరిధి రెట్టింపైంది. అమృత్‌సర్, అబోహర్, జలంధర్, అంబాలా, మంగళూరు, మణిపాల్, వైజాగ్, కొచ్చి, చంగనస్సేరి, భువనేశ్వర్, కార్వార్ వంటి నగరాల్లోని వినియోగదారులు ఇప్పుడు అమెజాన్ నౌ ద్వారా నిమిషాల్లోనే డెలివరీలు అందుకుంటున్నారు. ఈ సేవ పదుల వేల సంఖ్యలో రోజువారీ నిత్యావసర వస్తువుల విస్తృత ఎంపికను అందిస్తోంది.కిరాణా సరుకులు (పండ్లు, కూరగాయలు, ఫ్రోజెన్ ఫుడ్‌తో సహా), పర్సనల్ కేర్, ఫ్యాషన్, బ్యూటీ నుంచి చిన్న గృహోపకరణాలు, హోమ్, కిచెన్ ఉత్పత్తుల వరకు మరెన్నో. దాదాపు 800 మైక్రో–ఫుల్‌ఫిల్‌మెంట్, అర్బన్ ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా ఈ ఆర్డర్లను పూర్తి చేస్తున్నారు. ప్రతి త్రైమాసికంలో ఆర్డర్లు రెట్టింపు అవుతుండటంతో, అమెజాన్ ఇండియా చరిత్రలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఇ–కామర్స్ వ్యాపార విభాగంగా అమెజాన్ నౌ కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా వినియోగదారులకు వేగవంతమైన, నమ్మకమైన డెలివరీని అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధతను వేగవంతమైన విస్తరణ చాటిచెబుతోంది. ఈ దేశవ్యాప్తంగా 300కి పైగా నగరాల్లోని వినియోగదారులకు అమెజాన్ నౌను విస్తరించడం ద్వారా భారతదేశంలోనే అతిపెద్ద 'డెలివరీ ఇన్ మినిట్స్' నెట్‌వర్క్‌ను నిర్మించే దిశగా సంస్థ ముందుకు సాగుతోంది.

అంగన్‌వాడీ ఉత్సవ్-2026 ఘనంగా నిర్వహణ...

- పోషకాహారం, మహిళల ఆరోగ్యం, బాలల హక్కులపై అవగాహన..

ఆత్రేయపురం, అక్టోబర్ 03,(ప్రభాత వార్త). ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత--సేవా సంకల్ప్ కార్యక్రమాల్లో భాగంగా, అంగన్‌వాడీ ఉత్సవ్--2026ను శనివారం ఎన్‌టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఎ. గజలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్లు కె. పద్మావతి, వై. అరుంధతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సెంట్రల్ డెల్టా వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోషకాహారం, మహిళల ఆరోగ్యం, చిన్నారుల ఎదుగుదల పర్యవేక్షణ, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అత్యవసర సహాయం కోసం 100, 112, 181, 1930 నంబర్లతో పాటు బాలల రక్షణకు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఐసీపీఎస్ సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు పనులకు బిల్లులెప్పుడు?

- పెండింగ్ బిల్లులతో గుత్తేదారుల ఆర్థిక ఇబ్బందులు..- ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి

ఆత్రేయపురం, అక్టోబర్ 03 (ప్రభాత వార్త). కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె వెలుగు అభివృద్ధి కార్యక్రమాల కింద పనులు పూర్తి చేసిన గుత్తేదారులు సకాలంలో బిల్లులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తిచేసినా, మెటీరియల్ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పల్లె వెలుగు–1, 2, 3 కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టగా, పనుల ప్రారంభోత్సవాలు ఘనంగా జరుగుతున్నప్పటికీ, పూర్తిచేసిన పనులకు బిల్లులు అందడం లేదని గుత్తేదారులు వాపోతున్నారు. వారి అంచనాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన పనులకు సంబంధించి సుమారు రూ.10 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.సకాలంలో బిల్లులు వస్తాయనే ఆశతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పనులు చేపట్టామని, ప్రస్తుతం రుణాల వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేసి తమను ఆదుకోవాలని గుత్తేదారులు కోరుతున్నారు.

గాంధీ జయంతి సాక్షిగా స్వచ్ఛత సంకల్పం

- 25 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక సభలు

రామచంద్రపురం, అక్టోబరు 3 (ప్రభాత వార్త): గాంధీ జయంతిని పురస్కరించుకుని రామచంద్రపురం మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. అధికారులు,ఫ్రంట్‌లైన్ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన అజెండా అంశాలను వివరించడంతోపాటు అవగాహన వీడియోలను ప్రదర్శించారు.గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రధానంగా చర్చించారు.తడి,పొడి చెత్తను వేరు చేయడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.స్వచ్ఛ గ్రామం.ఆరోగ్యకర గ్రామం లక్ష్య సాధనకు ప్రజల భాగస్వామ్యం అవసరమని అధికారులు సూచించారు.రిఫార్మ్ ఉత్సవ్‌లో భాగంగా ప్రభుత్వ సంస్కరణలు,ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలను వివరించారు.నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదకద్రవ్యాలు,ఇతర వ్యసనాల దుష్ప్రభావాలను వివరించి యువతను వాటికి దూరంగా ఉంచాలని సూచించారు.బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల విద్య,రక్షణ,హక్కులపై అవగాహన కల్పించారు.ఎంపీడీవో కడలి పద్మజ్యోతి పంచాయతీ ప్రత్యేకాధికారిగా ద్రాక్షారామ,వేలంపాలెం,వెల్ల,వెంకటాయపాలెం గ్రామసభలకు హాజరయ్యారు.తహసీల్దార్ బి.మృత్యుంజయరావు,డిప్యూటీ ఎంపీడీవో ఎం.శివప్రసాద్,ఎంఎస్‌జీవో పి.వీరభద్రరావు ఇతర గ్రామాల్లో జరిగిన సభలకు హాజరయ్యారు.పరిశుభ్రత,వ్యసన నిర్మూలన,బాల్య వివాహాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులు

రంపచోడవరం: అక్టోబర్ 3 ప్రభాతవార్త.ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల, రంపచోడవరానికి చెందిన విద్యార్థినులు ఎస్‌జీఎఫ్ అండర్–17 ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 2026 అక్టోబర్ 3న నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభను చాటుకుని స్టేట్ మీట్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ఝాన్సీ రాణి, పీఈటీ పి. శశికాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు కె. సురేష్, జి. నాగమణి విద్యార్థినులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మండలం లో రెపరెపలాడిన జనసేన జెండా

రౌతులపూడి అక్టోబ3:(ప్రభాత వార్త)మండలంలోని ఎస్ అగ్రహారం లచ్చిరెడ్డిపాలెం గిడజం గ్రామాల్లో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగళ్ళ ఉదయ శ్రీనివాస్ డిసిసిబి చైర్మన్ తుమ్మ రామస్వామి(బాబు) ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్య కిరణ్ పాల్గొన్నారు. అగ్రహారం గ్రామంలో ఎలమంచిలి వెంకటరమణ, అల్లు వెంకటరమణ, సురకాసుల క్రాంతి. లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు కర్రి గంగాధర్ సతీష్, గిడజం గ్రామంలో లో గ్రామ జనసేన నాయకులు కందుల శివ,ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ జనసేన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటు దన్నారు . ఈ కార్యక్రమంలో తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కర్ణం సుబ్రహ్మణ్యం, వరుపుల సూరిబాబు, పెంటకోట మోహన్,పల్ల శ్రీనివాస్, జనసేన పార్టీ శంకవరం మండల అధ్యక్షుడు గాబు సుభాష్, మరియు రౌతులపూడి మండల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన సేవల ఫలితమే గుర్తింపు..

అంబాజీపేట, అక్టోబర్ 3,(ప్రభాతవార్త):గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేవారికి సమాజంతో పాటు ఉన్నతాధికారులలో ఎల్లవేళలా గుర్తింపు ఉంటుందని మాజీ ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. స్వచ్ఛ గ్రామ పంచాయితీ అవార్డు అందుకున్న మాచవరం గ్రామ అభివృద్ధి అధికారి కేవీవీ.సత్యనారాయణను పంచాయతీ కార్యాలయంలో శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేస్తే అవార్డులు వాటంతట అవే వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కంచి శ్రీనివాస్,దాసరి చిన్న, దాసరి వాసు, మట్టా నారాయణమూర్తి తదితరులు

మరిన్ని వార్తలు 6లో

రోబోటిక్స్‌తో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం

రామచంద్రపురం,అక్టోబరు 3 (ప్రభాత వార్త): విద్యార్థుల్లో శాస్త్రీయ,సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో ఎస్.ఎం.డి.జి.ఎం.డి.మోడరన్ హైస్కూల్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.చుక్కారామయ్య స్పేస్ ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందుతున్న 90 మంది విద్యార్థులకు వారం రోజులపాటు మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో స్మార్ట్‌విక్స్ టెక్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ శిక్షణ ఇచ్చారు.కోఆర్డినేటర్లు పావులూరి సత్యరాజ్‌సాయి,కుడిపూడి రంజిత్‌కుమార్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత,భవిష్యత్తులో రోబోట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. తరగతి గదిలో ప్రదర్శించిన నమూనా రోబోలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.. భవిష్యత్ శాస్త్ర,సాంకేతిక అంశాలను నేటి తరగతి గదుల్లోనే విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ..విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు ఏఐపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.అనంతరం శిక్షకులు సత్యరాజ్‌సాయి,రంజిత్‌కుమార్‌లను జి.వి.రావు సత్కరించారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ ముత్యాల చిట్టిబాబు, కోఆర్డినేటర్ వై.రాజు తదితరులు పాల్గొన్నారు.

వాడపాలెం లో ఘనంగా సామూహిక సీమంతోత్సవం

-ముఖ్య అతిథులుగా జె ఎస్ పి ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఎమ్మెల్యే సతీమణి కమలా రాణి

కొత్తపేట, ఆగస్టు 03, (ప్రభాతవార్త)గర్భిణులు బాలింతలు చిన్నారులు సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సతీమణి కమలారాణి అన్నారు సేవా సంకల్ప అభియాన్ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవ పూర్తి చేసుకొన్న సందర్భంగా వాడపాలెం కాపు కళ్యాణ మండపంలో శనివారం కొత్తపేట ఐసిడిఎస్ పరిధిలో సిడిపిఓ గజలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి ఉత్సవ్ పోషణ మాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సతీమణి కమలారాణి కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు గర్భిణీలు చిన్నారులు బాలింతలకు ఆరోగ్య సూత్రాలు పాటించడంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు తల్లి పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు తృణధాన్యాలు ఆకుకూరలు పౌష్టికాహార వంటకాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

గ్రామాలలో సేవా సంకల్ప అభియాన్..

సఖినేటిపల్లి అక్టోబర్ 3, ప్రభాత వార్త:అంబేద్కర్ కోనసీమ జిల్లా లో సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా అంతర్వేది బీచ్ లో మండల బిజెపి అధ్యక్షులు పోతురాజు సురేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస నగేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 13 సంవత్సరముల ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరముల ప్రధానమంత్రిగా దేశానికి అందించిన ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పార్టీ శ్రేణులు అనేక సేవలను నిర్వహిస్తున్నారని అన్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమం అందించడమే కాకుండా వికసిత్ భారత్, స్వచ్ఛ భారత్, ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ దేశాల్లోనే గుర్తింపు తెచ్చారని అన్నారు. సముద్రం వద్ద స్థానికంగా వ్యాపారం చేసుకుంటున్న వర్తకులు చెత్త, చదరాన్ని దూర ప్రాంతాలకు తరలించి వాటిని ధ్వంసం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బోనం నాయుడు, పోతురాజు నాగరాజు, కిషన్ మోర్చా డ్రైనేజ్ సెల్ కన్వీనర్ చంపాటి శివరామకృష్ణంరాజు, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షు ఇందుకూరి సుబ్బరాజు, రావూరు బాబ్జి, గెద్దాడ హరే రామ్, పోతురాజు గణపతి రావు, వాస్మూరి వెంకటేశ్వరరావు, మాలే పండు, తదితరులు పాల్గొన్నారు.

భయపడొద్దు.. ధైర్యంగా ఎదుర్కోండి

-గురుకులంలో బాలికలకు అవగాహన -- సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక సూచనలు

గోపాలపురం, అక్టోబరు 3 (ప్రభాతవార్త):"ఏ సమస్య ఎదురైనా భయపడకుండా ఎదుర్కోండి.. ధైర్యమే సమస్యకు పరిష్కారం" అంటూ ఎస్సై వి.సుబ్రహ్మణ్యం గురుకుల పాఠశాల బాలికలకు భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, సీఐ బి.నాగేశ్వర్ నాయక్ పర్యవేక్షణలో ఎస్సై వి.సుబ్రహ్మణ్యం శనివారం స్థానిక డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బాలికలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికల భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలను ఎస్సై వివరించారు. ఆయన మాట్లాడుతూ.. బయటకు వెళ్లే సమయంలో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద, ఇబ్బందికర పరిస్థితుల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే సమాచారమివ్వాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడినా, అనుచితంగా ప్రవర్తించినా భయపడకుండా ధైర్యంగా విషయాన్ని తెలియజేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం బాలికలు విస్తృతంగా ఉపయోగిస్తున్న ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు. పరిచయం లేని వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టులు, మెసేజ్‌లు, అనాధికార లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులను వెంటనే నమ్మి వ్యక్తిగత సమాచారాన్ని, ఫోటోలను పంచుకోవద్దని హెచ్చరించారు. పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు వంటి వాటిని అపరిచితులతో పంచుకుని సైబర్ మోసగాళ్ల వలలో పడవద్దని అన్నారు.ధైర్యంగా ముందుకు సాగాలి.బాలికల భద్రత విషయంలో అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసం కూడా ఎంతో ముఖ్యమని, తమకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి, సరైన సమయంలో స్పందించే సామర్థ్యాన్ని పెంచుకోవాలని ఎస్సై సుబ్రహ్మణ్యం సూచించారు. ప్రిన్సిపాల్ సృజని పాల్గొన్నారు.

50 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

-మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో

అలమూరు అక్టోబర్ 3 (ప్రభాతవార్త) మండలంలో శీతాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో వృద్ధులకు, నిరుపేదలకు అండగా నిలవడమే ధ్యేయంగా మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు శనివారం 50 మంది వృద్ధులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుణ్ణం రాంబాబు మాట్లాడుతూ... రానున్న చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, వయోవృద్ధులు చలి తీవ్రతకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలో ఇబ్బందులు పడుతున్న పేదలకు తమవంతు సాయం అందించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక, సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.దుప్పట్లు అందుకున్న వృద్ధులు తమకు ఈ కష్టసమయంలో తోడ్పాటు అందించిన మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యార్లగడ్డ రమేష్ చౌదరి, బీర అబ్బు, గంటా అర్జున్ రావు, నెల్లి సత్యనారాయణ, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా తుని నియోజకవర్గ జనసేన పార్టీ ఆత్మీయ సమ్మేళనం

- యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో జనసేనలో భారీ చేరికలు - ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, తుమ్మల బాబు

తుని, అక్టోబర్ 3,(ప్రభాతవార్త) తుని నియోజకవర్గ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం పట్టణంలోని సాయి వేదిక ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా జరిగింది. జనసేన నేత యనమల కృష్ణుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన సుమారు రెండువేల మంది కార్యకర్తలు జనసేన పార్టీ లోకి చేరారు. వారిని ఎంపీ ఉదయ శ్రీనివాస్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తుమ్మల బాబు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి ఉదయ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు తుమ్మల బాబు మాట్లాడుతూ తుని నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి యనమల కృష్ణుడు చేస్తున్న కృషిని కొనియాడారు. నియోజకవర్గంలోని జనసేన పార్టీ నేతలు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ , కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం సత్య,రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి), రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్,తుని నియోజకవర్గ జనసేన నేతలు చోడిశెట్టి గణేష్,పోల్నాటి శేషగిరిరావు, వంగలపూడి నాగేంద్ర, వంగలపూడి వంశీ, చోడిశెట్టి భాస్కర్, కోడూరు సురేష్, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్ళరేవు సి.హెచ్.సి. వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

-రూ. 5 లక్షల అభివృద్ధి నిధులతో చేపట్టిన పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు.

తాళ్ళరేవు అక్టోబర్ 03 (ప్రభాతవార్త): తాళ్ళరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సి.హెచ్. సి.) ద్వారా 24 గంటలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. రూ 5 లక్షల ఆసుపత్రి అభివృద్ధి నిధులతో చేపట్టిన పలు పనులను ఆయన ప్రారంభించారు. ఈ మేరకు ముందుగా ఆసుపత్రి ఆవరణలో ప్రజలకు అందుబాటులో పునర్ నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ను ఆయన ప్రారంభించారు. ఆపరేషన్ థియేటర్ లో రిమోట్ కంట్రోల్ తో నడిచే ఓటి టేబుల్ ను ఆయన ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించిన సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. బిజెపి జిల్లా కో కన్వీనర్ విత్తనాల కరిమల స్వామి సిహెచ్సిలో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 20 మంది రక్తం దానం చేసినట్లు సిహెచ్సి సూపరింటెండెంట్ శ్రీకాంత్ తెలిపారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇప్పటికే తాళ్ళరేవు సి.హెచ్.సి. అభివృద్ధికి రెండు విడతలుగా రూ. 45 లక్షలు నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రాబోయే పుష్కరాల్లో మరో రూ .80 లక్షలు నిధులు సి.హెచ్.సి. కి కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్లు అత్తిలి బాబురావు, రోళ్ళ చక్రవర్తి, వాకపల్లి సరోజినీ చిరంజీవి, తెదేపా కూటమి నాయకులు మందాల గంగ సూర్యనారాయణ ,టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, జక్కల ప్రసాద్ బాబు, యనమండ్ర విజయ్ కుమార్, విత్తనాల కరిమల స్వామి ,దత్తాత్రేయ వర్మ, మోర్తా భైరవమూర్తి, పొన్నమండ రామలక్ష్మి, పెనింగి ఈశ్వరరావు, సిహెచ్ సి వైద్యులు నవీషా దుర్గ, అజయ్, కుసుమ దీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్ళి స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

- మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పిలుపు

వి.ఆర్.పురం,అక్టోబర్ 3,ప్రభాతవార్త ఎన్నికల ముందు ప్రజలకు కూటమి నేతలు అమలుకాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కారని, పార్టీ శ్రేణులు ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళి, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకొని సత్తాచాటాలని, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు నాగులపల్లి ధనలక్ష్మి పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు అధ్యక్షతన, స్థానిక సంస్థల సన్నాహక సమావేశం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు, నియోజకవర్గ ఇన్చార్జి నాగులపల్లి ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, ఆసరా, చేయూత, రైతు భరోసా, ఇంటి పట్టాలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రతి కుటుంబానికి అందించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్ళ కాలంలో ఒక్క మంచి పథకం అమలుచేయలేక పోయారని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పార్టీ గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, తాజా మాజీ ఎంపిటిసి, ఆ పార్టీ మండల నాయకులు బంధం విజయలక్ష్మి, ముత్యాల మురళీకృష్ణ, వడ్డాణపు చిన్న రాజారావు, బంధం రాజు, మోడెం నరేష్, ముత్యాల రాంబాబు, కడపల బాలరాజు, కోట్ల బాలరాజు, ఇంచురి రాము, గూటాల ముత్యాలరావు, ఆసు లక్ష్మణ్, కుంజా నాగేశ్వరరావు, భూపాలపల్లి వీరాస్వామి, గుంపునపల్లి చైతన్య, గుజ్జల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

కమిషనర్ రాహుల్ మీనా

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబర్ 3(ప్రభాతవార్త)నగరంలో ఫుట్ పాత్ లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాదచారులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. నగర పాలక సంస్థ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా తిలక్ రోడ్లో పాత లు డ్రైనేజీల పై నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన దుకాణాలు బోర్డులను శనివారం పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించారు. ఫుట్ పాత్ లపై ఆక్రమణలతో నగరంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని కమిషనర్ పేర్కొన్నారు. నిర్దేశించిన ఫుట్ పాత్ పై నడవడం పౌరులందరికీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుని అన్నారు. లలిత నగర్ లోని ఓ భవనం నందు గ్రౌండ్ ఫ్లోర్లో చేపట్టిన అనాధికారిక నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు.

వన్యప్రాణుల సంరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన.

తాళ్ళరేవు, అక్టోబర్ 03 (ప్రభాతవార్త): కోరంగి అభయారణ్యంలోని చొల్లంగి సి బి ఈ టి లో ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా శనివారం తాళ్లరేవు హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి కె. మహేష్ వన్యప్రాణుల యొక్క ఆవశ్యకత, వాటి పరిరక్షణ జీవవైవిధ్యంలో వన్యప్రాణుల పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ ఎస్ ఓ కె. సిద్ధార్థ, ప్రధానోపాధ్యాయులు (ఇంచార్జి)ఎమ్. బాలసుబ్రమణ్యం స్టాఫ్ సెక్రటరీ వి. అప్పారావు, ఎఫ్ బి ఓ లు లు గోపినాగేంద్ర కుమార్, ధనలక్ష్మి, సంధ్యారాణి , స్కూల్ ఉపాధ్యాయులు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడే జిల్లా స్థాయి ఆటలు పోటీలకు ఎంపిక

ముమ్మిడివరం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా అత్యా పాత్యా జూనియర్ స్థాయి జిల్లా సెలక్షన్ ముమ్మడివరం మండలం అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆదివారం జరగనున్నాయి. ఈ జిల్లా స్థాయి క్రీడలలో ఇప్పటికైనా క్రీడా కారులు నవంబర్ రెండవ వారంలో నంద్యాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని అసోసియేషన్ జిల్లా సెక్రటరీ గంగల లోవలక్ష్మి పేర్కొన్నారు. శ్రద్ధ కలిగిన విద్యార్థిని విద్యార్థులు లోవ కుమారిని సంప్రదించాలని తెలిపారు

సర్వేయర్ దేవుడుపై కలెక్టర్ ఆగ్రహం



పెద్దాపురం, అక్టోబర్ 03 (ప్రభాత వార్త)పెద్దాపురం మండలం సర్వేయర్ దేవుడు పై కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెద్దాపురం మండల ప్రజా పరిషత్ భవనంలో ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలో భాగంగా ప్రజల నుండి అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా గత మూడు వారాలుగా వచ్చిన ఫిర్యాదులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో వచ్చిన పిజిఆర్ఎస్ పిటిషన్ పై నేటి వరకు ఎటువంటి విచారణ చేపట్టకపోవడంపై మండల సర్వేయర్ దేవుడు పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ నుంచి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాను వస్తే, వచ్చిన పిటిషన్లపై క్షేత్ర స్థాయిలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. మూడు రోజుల్లోగా దివిలి గ్రామంలో పీ జి ఆర్ ఎస్ పిటిషన్ పై విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని లేని పక్షంలో శాఖ పరమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో మృతిచెందిన బుదిరెడ్డి దుర్గ సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ:

జగ్గంపేట అక్టోబర్ 3 (ప్రభాతవార్త)జగ్గంపేట మండలం జె. కొత్తూరు గ్రామానికి చెందిన బుదిరెడ్డి దుర్గ సుబ్బారావు (34) విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఆయిల్ పామ్ తోటలో పని చేస్తూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సుబ్బారావు శుక్రవారం యథావిధిగా పనిలోకి వెళ్లి విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు.సుబ్బారావు మృతి విషయం తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భార్య, ఇద్దరు పిల్లలు, కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.విషయం తెలుసుకున్న జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అండగా ఉంటామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, చల్లారామ్మూర్తి, చింతల కన్నారావు, గూడుపు నాగేశ్వరరావు, కొఠారి దుర్గాప్రసాద్, అడపా తాతాజీ, అడపా అబ్బాయి, బుదిరెడ్డి చక్రి తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యశాఖ ఉద్యోగుల ఆందోళన కార్యక్రమాలు

కె. గంగవరం, అక్టోబర్ 3, (ప్రభాతవార్త): ఆరోగ్యశాఖ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. దశలవారీగా ఇప్పటివరకు నెల రోజుల నుండి ఆందోళన చేపట్టగా, గడు అక్టోబర్ 3న ముగియడంతో,తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు.ఈ సందర్భంగా జేఏసీ ప్రకటించిన కార్యాచరణ ప్రకారం అక్టోబర్ 4న పెన్‌డౌన్ కార్యక్రమం, అక్టోబర్ 5న అత్యవసర సేవలను మినహాయించి, విధుల బహిష్కరణ చేపట్టనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 6న ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి విధుల బహిష్కరణకు దిగనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి(కె గంగవరం)పామర్రు పోలీస్ స్టేషన్లో పారామెడికల్ సిబ్బంది కాంట్రాక్ట్ సిబ్బంది వినతి పత్రం అందజేశారు.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, జేఏసీ ప్రతినిధులతో చర్చించి పరిష్కరించాలని వారు కోరారు. మండలంలోని నాలుగు పీహెచ్సీల్లో ఉన్నటువంటి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ స్వాతి సునంద, కనకదుర్గ,ఫాతిమ,మున్ని, షకీలా సుబ్బలక్ష్మి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు బాలింతలు ఆహార నియమాలను పాటించాలి

.. సి. డి. పి. ఓ. అనంతలక్ష్మి

రాజవొమ్మంగి, అక్టోబర్ 03, ప్రభాతవార్త అంగన్వాడీ కేంద్రాలు నుండి ఇచ్చే పోషకాహారమే కాకుండా అదనపు ఆహారం తీసుకొంటూ ఆహార నియమాలను ప్రతీ గర్భిణీ, బాలింత పాటించాలని రాజవొమ్మంగి సి. డి. పి. ఓ అనంతలక్ష్మి అన్నారు. శనివారం లోదొడ్డి అంగన్వాడీ కేంద్రంలో పంచాయితీ స్థాయి పోషన్ మహా కార్యక్రమం సూపర్ వైజర్ అమ్మిరాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిడిపిఓ అనంతలక్ష్మి మాట్లాడుతూ ఉచితంగా దొరికే మునగాకు లో పోషక విలువలు ఉంటాయన్నారు. నిమ్మ, జామ, బొప్పాయి అనేక రకాల పండ్లు, ఆకుకూరలు దొరుకుతాయని అన్నారు. ఆహారం కూడా వేడిగానే తీసుకోవాలని తెలిపారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడీ వర్కర్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సి. డి. పి. ఓ అనంతలక్ష్మి, సూపర్ వైజర్స్ అమ్మిరాజు,హెచ్. ఎం. కె. సత్యనారాయణ, ఉపాధ్యాయులు సుధ, సాయి, ఎం. ఎల్. హెచ్. పి. పి. భవాని, అంగన్వాడీ వర్కర్స్ బి. సత్యవేణి, ఎం. గంగ, పి. నాగమణి, లోవకుమారి, హెల్పర్ బి. తలుపులమ్మ, ఆశ వర్కర్స్ ఎస్. వెంకటలక్ష్మి, పి. ఏసమ్మ, కె. అక్కమ్మ, ఎం. శ్రీనివాస్, తల్లులు, బాలింతలు, గర్భిణీలు, స్థానికులు పాల్గొన్నారు.

బైక్ యాత్ర ఐటిడిఎ ముట్టడిని విజయవంతం చేయండి : సిపిఎం

?వి.ఆర్.పురం,అక్టోబర్ 3, ప్రభాతవార్త పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం, గిరిజనుల పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు, సిపిఎం గత నాలుగు రోజులుగా చేస్తున్న మోటార్ సైకిల్ యాత్ర నేడు మండలంలో జరగనుందని, పార్టీ శ్రేణులు, ప్రజలు మోటార్ సైకిల్ యాత్రను, 5 వ తేదీన చింతూరు ఐటిడిఎ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని ?లక్ష్మీనగరం గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో రాజులు పాల్గొని మాట్లాడారు. పోరాటాలు చేయనిదే ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం లేకుండాపోయిందన్నారు. గిరిజనుల హక్కుల సాధన కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పోరాటాల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ?ల ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు పంకు.సత్తిబాబు, కారం సుందరయ్య, లక్ష్మీనగరం శాఖ కార్యదర్శి నాగరాజు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దామస్ కుటుంబానికి ప్రవేటు వైద్యులు.. మాజీ ప్రజాప్రతినిధులు ఆర్థిక సహాయం

రాజవొమ్మంగి, అక్టోబర్ 03, ప్రభాతవార్త రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామ వాల్మీకి నగర్ కు చెందిన బొంకు దామస్ గత నెల 23 తేదీరాత్రి గంగవరం మండలం ఏటిపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో మరణించారు. శనివారం జడ్డంగి గ్రామంలో దామస్ నివాసం వద్ద సంస్మరణ కార్యక్రమం జరిగింది. రూ. 13వేలు నగదు సహాయాన్ని దామస్ భార్య బేబీకి ప్రవేటు వైద్యులు డా. లక్కోజు దుర్గబాబు, డా. బొల్లం వెంకటరమణ, డా.పరాత్పరరావు, కె. వెంకటరమణ(మెడికల్ షాప్), డా. శేషగిరిరావు, డా.మొండెం రాజు, పూలపూడి లక్ష్మి అందించారు. దూసరపాము పంచాయితీ మాజీ సర్పంచ్ చీడి శివ కూడా రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు మంతెన ముసలయ్య, దూరిపల్లి రత్నరాజు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ 2045 విజేతలకు బహుమతుల ప్రధానం

కె.గంగవరం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త భారతప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ పుట్టినరోజు, 25సంవత్సరాల ప్రజాసేవా, సంకల్పఅభియాన్ లో భాగంగా కె గంగవరం మండలంలోని గంగవరం పామర్రు, సత్యవాడ హైస్కూల్స్ లో చిత్రలేఖనం, వక్తృత్వ మీద నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందించి నట్లు మండల బిజెపి అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రరావు తెలిపారు.ఈసందర్భంగా సేవాసేతు జిల్లాకన్వీనర్ అవసరాల వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ ప్రధాని మోడీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 కావున ఆ రోజు నుంచి అక్టోబర్ 17వరకూ నెలరోజులపాటు సేవాసంకల్ప అభియాన్ పేరుతో వివిధ సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ,విద్యార్థులలో నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికితీయడానికి పాఠశాలలో, జూనియర్ కళాశాలలో వికసిత్ భారత్ 2045పై వక్తృత్వ , చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగిందని 25 సంవత్సరాల మోడీ ప్రజా సేవలో అనగా 13 సం ..లు గుజరాత్ ముఖ్య మంత్రి గా, 12సంవత్సరాలు భారతప్రధానిగా అవినీతిరహిత పాలన అందించడమెకాకుండా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ యువతకు స్వదేశీ పరిజ్ఞానంతో పరిశ్రమల స్థాపనకు తోడ్పాటు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసిమోర్చ ఉపాధ్యక్షుడు కాదా వెంకటరమణ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,బివిబిఎల్ నారాయణ ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,లిల్లీ,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక వార్త

తేటగుంటలో వికసిత్ భారత్ సేవా జ్యోతి యాత్ర

- పాల్గొన్న ఎమ్మెల్యే యనమల దివ్య

తుని, అక్టోబర్ 3,(ప్రభాతవార్త)వికసిత్ భారత్ 2047లక్ష్యసాధనలో డబుల్ ఇంజన్ సర్కార్ ముందడుగు వేస్తుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు .2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో యువత సేవా భావన పెంపొందించుకుని దేశభక్తి స్వచ్ఛత సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించుకోవాలని యనమల దివ్య పిలుపు నిచ్చారు.తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో సేవా జ్యోతి యాత్రను సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే యనమల దివ్య శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధితో పాటు హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

-రామసేన వ్యవస్థాపకులు కంబాల శ్రీనివాసరావు

గోకవరం: అక్టోబర్ 03 (ప్రభాత వార్త)ఆ2ఆలయాల అభివృద్ధితో పాటు హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని శనివారం గోకవరం, కోరుకొండ మండలాల్లోని పలు గణపతి ఆలయాల వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తొలుత గోకవరం పాత బస్టాండ్ వద్ద లారీ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధనలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించారు. అనంతరం కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలోని చెరువు గట్టు వద్ద ఉన్న జమ్మి వినాయక ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు తీన్మార్ డప్పులు, బాణసంచాతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో గణపతి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అక్కడి నుంచి గ్రామంలోని హైస్కూల్ సమీపంలోని సిద్ధి వినాయక ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని కమిటీ సభ్యులు కోరగా, తన వంతు సహకారం అందిస్తానని కంబాల శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. అనంతరం జంబూపట్నం గ్రామంలోని నాట్య గణపతి ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాధనలో పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజల్లో భక్తిభావం, ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. తదుపరి గాదరాడ గ్రామంలో గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన అన్నసమారాధనలో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువత తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి పోటీలకు అద్దంపల్లి విద్యార్థులు ఎంపిక

కె గంగవరం, అక్టోబర్ 03, (ప్రభాతవార్త): కె గంగవరం మండలం అద్దంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాకినాడ లో నిర్వహించిన థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ విభాగంలో జిల్లా స్థాయి ఆటల పోటీలో చక్కటి ప్రతిభ తో రాణించి అండర్ 14 బాలుర విభాగంలో వైవిఎస్ ప్రణీల్, బాలికల విభాగంలో కె బిందు వెంకట దుర్గా చక్ర వేణి,అండర్ 17 బాలికల విభాగంలో కె గంగ భవాని, అండర్ 19 బాలుర విభాగంలో కె వెంకటేష్,యు అభిరామ్ ఎంపికయ్యారని,వీరు అక్టోబర్ 11, 12 ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో నిర్వహించే 70వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరపున పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వెంకట రమణ తెలిపారు.పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గంటాల శ్రీ నాగమల్లేశ్వరి, వైస్ చైర్మన్ ఇనకోటి సత్య వాణి,సభ్యులు,పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రదాత దాసరి సత్తి రాజు (పెద్దకాపు),గ్రామ పెద్దలు సొసైటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి నారాయణమూర్తి (బుజ్జి)రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన ఐదుగురు విద్యార్థిని విద్యార్థులను,పాఠశాల పీడీ షేక్.అలీమ్ పాషా ని ఎంఈఓ లు నాగరాజు,అంజనేయులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థుల,తల్లిదండ్రులు,స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు.

స్వచ్ఛ సేవకు సత్కారం

- సామాజిక సేవలకు గుర్తింపుగా సత్యానికి అభినందనలు

రామచంద్రపురం,అక్టోబరు 3 (ప్రభాత వార్త): స్వచ్ఛ ఆంధ్ర--2026 అవార్డు గ్రహీత, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యానికి రామచంద్రపురంలో అభినందనలు వెల్లువెత్తాయి. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఎన్‌జీవోగా అవార్డు అందుకున్న ఆయనను మంజేరు,శీల,శీలంక,ఒంటితాడి,వెల్ల గ్రామాల నాయకులు,ప్రజలు దుశ్శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.రామచంద్రపురంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ,కట్టా నాగేశ్వరరావు,కంచుమర్తి బాబురావు,వాసంశెట్టి బాలా,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ఫణి తేజ,చింతాకుల ప్రకాష్,28వార్డు ప్రెసిడెంట్ చంటి,25వ వార్డు ప్రెసిడెంట్ అంగర శీను,కవల నానాజీ,గడి జగన్,గడి గోవిందు,బల్ల శివ,కూటమి కార్యకర్తలు సత్యాన్ని సత్కరించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి,నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో జల్లి సత్యనారాయణ,దడాల నాగార్జున,కునపరెడ్డి శివతేజ,గుండారపు శ్రీనివాస్,ఆకుల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు

రాజవొమ్మంగి, అక్టోబర్ 03, ప్రభాతవార్త జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా 516 ఈ జాతీయ రహదారిపై శనివారం జడ్డంగి ఎస్. ఐ. చినబాబు పర్యవేక్షణలో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలను వేశారు. ప్రతీ వాహన వినియోగదారుడు ప్రయాణ సమయంలో హెల్మెట్ ను దరించాలన్నారు. మైనర్లు వాహనాలను నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలను నడిపే సందర్భంలో వేగ నియంత్రణను పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ. చినబాబు, ఏ. ఎస్. ఐ. సురేష్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps